విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
మంగళవారం 19 మార్చి 2024 8పేజీలు

అనుమతి లేకుండా....

బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులు పెట్టొద్దు

: రిటర్నింగ్ ఆఫీసర్ అదితి సింగ్

విశాలాంధ్ర- తిరుపతి : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, ఎవ్వరు కూడా తమ అనుమతి లేనిదే నగరంలో ఎక్కడ కూడా బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులు పెట్టరాదని తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. తిరుపతి నగరంలో ఇప్పటికే ఏర్పాటు చేసి వున్న అన్ని పోస్టర్లను, బ్యానర్లను తొలగించడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్లు నగరంలో పర్యటిస్తూ నియమ నిబంధనలు పటిష్టంగా అమలు పరిచేలా తగు చర్యలు తీసుకుంటున్నట్లు, ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైన ప్రవర్తిస్తే చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటా మని తిరుపతి రిటర్నింగ్ అధికారి, కమిషనర్ అదితి సింగ్ తెలిపారు.

కోడ్ కూసింది...ముసుగు పడింది...!

- ఎన్నికల షెడ్యూల్ విడుదలతో అమలులోకి కోడ్
- అప్రమత్తమైన నియోజకవర్గ అధికార యంత్రాంగం
- నాయకుల విగ్రహాలకు ముసుగు,ఫోటోల తొలగింపు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రాజకీయ నేతల విగ్రహాలకు

2లో

కూటమిలో అసమ్మతి చల్లార్చేదెన్నడో..?

జనసేన, బీజేపీ నేతల అలక

(విశాలాంధ్ర-తొట్టంబేడు)

శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో అసమ్మతి ఇంకా చల్లారలేదు. కూటమి తరపున అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని టీడీపీ అధిష్ఠానం ఈ నెల 14వ తేదీన ప్రకటించడంతో జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా... బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అలక పూనారు. అధిష్ఠానం నిర్ణయం తీసకుని ఐదు రోజులు గడచినా... కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలవడానికి వినుత కానీ.. కోలా ఆనంద్ కానీ సానుకూలంగా లేరు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ప్రకటించిన రోజే శ్రీకాళహస్తిలోని జనసేన కార్యాలయం వద్ద వివాదం జరిగింది. టీడీపీ కార్యకర్తలు ఉద్దేశ్యపూర్వకంగా తమ కార్యాలయం వద్ద బాణసంచాలు కాల్చారనేది జనసేన వారి ఆరోపణ. అయితే టీడీపీ నేతలు ఈ సంఘటనను పూర్తిగా ఖండిస్తున్నారు. బాణసంచాల ఘటనతో తమ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సంబంధం లేదంటున్నారు. అయితే వినుత వర్గం మాత్రం ఇందుకు అంగీకరించడం లేదు. వినుతతో మాట్లాడటానికి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పలు పర్యాయాలు ప్రయత్నించినా ఆమె స్పందించలేదని సమాచారం. వినుత మరో అడుగు ముందుకేసి అనచరుల ద్వారా తన బాధను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. రెండు రోజుల కిందట వినుత ఏడ్చే పోస్టును ఆమె అనుచరులు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఈమె కోర్టుకు వెళ్లేది కూడా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్నారు. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కావాలని... ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నప్పటికీ... శ్రీకాళహస్తిలో వినుత వర్గం మాత్రం అందుకు అనుగుణంగా వ్యవహరించక పోవడం చర్చనీయాం శంగా మారింది. జనసేనకే చెందిన

2

ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలి

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండా లని, సార్వత్రిక ఎన్నికలు - 2024 షెడ్యూల్ ఈనెల 16న విడుదల కావడం జరిగిం దని ఎన్నికల నిర్వహణ కు సంబంధించి ముందస్తు గానే నిర్వహణ కు అవసరమైన అన్ని టీమ్ లు ఏర్పాటు చేయడంతో విధులను నిర్వర్తించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ పేర్కొన్నారు.. సోమవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్టాండింగ్ కమిటీ సమా వేశం జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి ఆర్ ఓ బి.పుల్లయ్యతో

2లో

ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి

- స్వీప్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీ శ
- ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి విలువనివ్వాలి : జెసి ధ్యానచంద్ర

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా ప్రతి ఒకరికి అవగాహన కల్పించేలా నేడు తిరుపతి పట్టణంలో నిర్వహించిన స్వీప్ అవగా హన కార్యక్రమ ర్యాలీని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి

2లో

కళ్యాణపురం గ్రామాన్ని వణికిస్తున్న డెంగ్యూ. మలేరియా

విశాలాంధ్ర వార్తకు స్పందన - కళ్యాణపురం గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసిన డాక్టర్లు

కళ్యాణపురం గ్రామాన్ని వణికిస్తున్న
డెంగ్యూ, మలేరియా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం కళ్యాణపురం గ్రామపంచాయతీలో డెంగ్యూ మలేరియా వైరల్ జ్వరాలతో వణికిపోతున్న గ్రామస్తులు పెరుగుతున్న రోగాలు విశాలాంధ్ర పుత్తూరు టౌన్ విలేకరి పి.పడవేటయ్య ధన్యవాదాలు వారు మాట్లాడుతూ కు మా గ్రామంలో గత నెలలుగా డెంగ్యూ జ్వరముతో బాధపడుతూ మంచాన పడ్డారు ఒకరికి ఒకరు వైరల్ ఫీవర్ గా ఒకరి నుంచి మరొకరికి సోకుతున్నాయి గ్రామాన్ని వణికిస్తున్నాయి భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు కళ్యాణపురం త్రాగునీరు ట్యాంక్ కాలుష్యమైందని అప్పుడు నుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీ కార్యదర్శి త్రాగునీరు కాలుష్యం రావడంతో రోగాలకు బారీగా గురవుతున్నారు రోగాలు సంఖ్య పెరుగుతున్నాయి ముని లక్ష్మి అంసమ్మ సరోజ లతా అరుణ వరలక్ష్మి మీనా ఇలా ఎంతోమందికి డెంగ్యూ జ్వరాలతో 20 రోజులుగా మంచాన పడ్డారు రోగులు వాపోతున్నారు నారాయణ వనం ప్రాథమిక వైద్య అధికారులు స్పందించి ఆ గ్రామాన్ని సందర్శించి రోగులకు వైద్యం నిర్వహించి రోగులు కావలసిన మాత్రలు మందులు టానిక్కు ఉచితంగా అందించారు డాక్టర్లకు జీఎన్ఎమ్ ఏఎన్ఎం రోగులు అందరూ ఆనందంగా అభినందనలు తెలియజేశారు డాక్టర్లు మాట్లాడుతూ ఏది ఏమైనా ప్రజలకి అనారోగ్యం గురైతే

2

ఆశా వర్కర్స్ యూనియన్

నగర నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా లక్ష్మి కళ, ప్రధాన కార్యదర్శిగా జె. గంగాదేవి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గంధమనేని శివయ్య భవన్ నందు తిరుపతి నగర ఆశా వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ నిర్వహించడం జరిగిందని ఈ జనరల్ బాడీ ఈ కింది నిర్ణయాలను తీర్మానించడం జరిగిందని ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు కే.వై.రాజా ఎన్.డి.రవి తెలిపారు.కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలి.సామాజిక భద్రత,ఉద్యోగ భద్రత కల్పించాలి. మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలు కల్పించాలి. జీతంలో సగభాగం పెన్షన్ ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలి. గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు చేయాలి. డి. యం. హెచ్. ఓ సంతకంతో గుర్తింపు కార్డు ఇవ్వాలి. నాణ్యమైన యూనిఫామ్ పంపిణీ చేయాలి.సంక్షేమ పథకాలువర్తింప చేయాలి. అర్హత కలిగిన ఆశలకు ప్రమోషన్లు ఇవ్వాలి.రికార్డ్స్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. నిర్ణయాల కోసం రానున్న రోజుల్లో ఆశా వర్కర్స్ యూనియన్ పని చేస్తుందని

2లో

వణికిస్తున్న డెంగ్యూ, మలేరియా

(మొదటి పేజీ తరువాయి) నారాయణవనం ప్రాథమిక ఆరోగ్య వైద్యం కేంద్రాన్ని రావాలని తెలిపారు అంతేకాకుండా ప్రతి గ్రామాల్లో ఏఎన్ఎం జిఎన్ఎమ్ఓ ఆశా వర్కర్లు ఎప్పుడు గ్రామాల్లోనే ఉంటారు వారికి సమాచారం అందిస్తే చాలు వెంటనే వైద్య పరంగా సేవలు అందిస్తామని జోకులకి తెలిపారు అలాగే రెండు రోజులుగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని కూడా గ్రామస్తులకు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు సిహెచ్ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగర నూతన కమిటీ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి) తెలియజేశారు. అనంతరం ఆశా వర్కర్స్ యూని యన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా లక్ష్మీ కళ , ప్రధాన కార్యదర్శిగా జే గంగాదేవి , ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మి కోశాధికారిగా ఆయేషా వీరితోపాటు కార్యవర్గం ఉపాధ్యక్షులుగా రాజేశ్వరి, మంజుల, రేఖ, మునేశ్వరి,అన్నపూర్ణ సహాయ కార్యదర్శిలు ధనలక్ష్మి,పరిమిళ, వసంత, శైలజ, దేవి వీరితో పాటు 11 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాబడి 48 గంటలు కావస్తున్నదని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తూ ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు బహిరంగ స్థలాలలో రాజకీయ ప్రకటనలతో ఉన్న హెూర్డింగ్లు పోస్టర్లు అన్నింటిని తొలగించడం జరిగిందని తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించి ఇదివరకే ఎం సి సి మానిటరింగ్ యూనిట్,ఎలక్టోరోల్ ఎపిక్ కార్డ్స్ మేనేజ్మెంట్ యూనిట్, పోలింగ్ స్టేషన్ మేనేజ్మెంట్ యూనిట్ ,ట్రైనింగ్ మేనేజ్మెంట్ యూనిట్, మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ యూనిట్, ట్రాన్స్ఫర్ అండ్ మేనేజ్మెంట్ యూనిట్ మానిటరింగ్ యూనిట్, స్వీప్ మేనేజ్మెంట్ యూనిట్ తదితర బృందాలు వారికి కేటాయించిన విధులను నిర్వర్తించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ బృందాలన్నీ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో వారి విధులను నిర్వర్తించడం జరుగుతున్నదని తెలిపారు. ఇందుకు సంబంధించి ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీ య పార్టీల ప్రతినిధులు అయిన బి ఎస్ పి పి. భాస్కర్, బిజెపి- అట్లూరి శ్రీనివాసులు, సిపిఐ- గంగరాజు, కాంగ్రెస్ పార్టీ- పరదేశి,టిడిపి - సురేంద్ర కుమార్, వైయస్సార్సీపి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) డా.జి లక్ష్మి శ, జిల్లా జాయింట్ కలెక్టర్ హెచ్.ఎం ధ్యాన చంద్ర , నగర పాలక కమిషనర్ అదితి సింగ్ జిల్లా అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా ముఖ్యంగా స్వీప్ యాక్టివిటీ (సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) ఓటరుకు అవగాహన పెంచి ఓటు వేయడానికి ఎవరైతే సిద్ధంగా ఉన్నారో వారు వారి ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకుని ఓటింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండుగ అని, ప్రతి ఒక్కరూ ఈ పండుగలో పాల్గొనాలని తెలిపారు. ఈ రోజున జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పించేలా స్వీప్ కార్యక్రమాలను తిరుపతిలో చేపట్టడం జరిగిందని అన్నారు ఇదే విధంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా స్వీప్ యాక్టివిటీని అధికారులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు వారి ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని అన్నారు. ఈసారి ఎలక్షన్ కమిషన్ ఇచ్చినటువంటి లోగో " ఎన్నికల పర్వం దేశం యొక్క గర్వం" అనే నినాదంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు ఎలక్షన్ కమిషన్ కల్పించిందని, వికలాంగులు కూడా తమ ఓటు హక్కును వినియోగిం చుకునేలా అన్ని సదుపాయాలను కల్పించిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా వారి పోలింగ్ బూత్ లను తెలుసుకునే సదుపాయం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ సదుపాయాలను మరియు ఓటర్లను ఉత్తేజపరచడానికి స్వీప్ యాక్టివిటిని చేపట్టడం జరిగిందని మీడియా మిత్రులు అందరూ సహకరించి ప్రజలకి ఈ యొక్క సమాచారం అందేలా చూడాలని తెలిపారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో నియోజకవర్గ పరిధిలో ప్రతి ఓటర్ కు అవగాహన కల్పించేలా స్వీప్ యాక్టివిటీని అధికారులందరం కలిసి చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆక్టివిటీ ద్వారా పలు రకాల ర్యాలీలు చేపట్టి ప్రతి ఒక్కరిలో ఓటింగ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి విలువని ఇవ్వాలని అన్నారు.ఈ ర్యాలీ తిరుపతి లోని ఎస్.వి యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీలో స్వీప్ నోడల్ అధికారి మురళీ కృష్ణ, జిల్లా అధికారులు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కూటమిలో అసమ్మతి

(మొదటి పేజీ తరువాయి) కొట్టే సాయి, అంజూరు చక్రధర్ మాత్రం కూటమి అభ్యర్థి విజయం కోసం పని చేస్తున్నారు. వినుత వర్గం మాత్రం ఇంతవరకు ఆ దిశగా ఎలాంటి చొరవ చూపక పోగా... కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతోంది. వీరి తీరు కారణంగా కూటమి అభ్యర్థికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక బీజేపీ తరపున టికెట్ ఆశించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కూడా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఇంతవరకు సహకరించ లేదు. శ్రీకాళహస్తి టికెట్ కోసం ఆయన ఇంకా దేశ రాజధాని ఢిల్లీలోనే మకాం వేశారు. తన అభ్యర్థిత్వం బీజేపీ అధిష్టానం ఖరారు చేస్తుందని ఆయన ధీమాగా చెబుతున్నారు. ఒకవేళ అధిష్టానం అంగీకరించక పోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి కూడా వెనుకంజ వేయనని కోలా తన అనుచరులతో చెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన అనచరులు ఇంకా కోలా ఆనంద్ ను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. వీరి ప్రచారం కారణంగా శ్రీకాళహస్తి కూటమిలో గందరగోళ పరిస్థితి నెలకొంది. జనసేన, బీజేపీ అధిష్టానం ఇకనైనా స్పందించి శ్రీకాళహస్తి కూటమిలో నెలకొన్న అసమ్మతిని పరిష్కరించవలసి ఉంది. లేదంటే ఇక్కడ కూటమికి నష్టం జరిగే అవకాశం ఉంది. జనసేన, బీజేపీ అధిష్టానం ఏం చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

కోడ్ కూసింది...ముసుగు పడింది...!

(మొదటి పేజీ తరువాయి) ముసుగులు వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నేతల ఫోటోలను తొలగించారు. వివిధ ప్రాంతాల్లో దర్శనమిస్తున్న రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను తొలగించే ప్రక్రియను శ్రీకారం చుట్టారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా జాగ్రత్తలతో నిమగ్నమయ్యారు.చంద్రగిరి నియోజకవర్గం లోని తిరుపతి రూరల్, చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాలెం మండలాల్లో ఉన 108 సచివాలయాల పరిధిలో ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ ఎన్నికల అధికారి నిషాంత్రెడ్డి హెచ్చరించారు. పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమన్వయంతో పలు ప్రాంతాల్లో చెక్పోస్టులను ఇప్పటికే ఏర్పాటు చేశారు. రాబోయే రోజుల్లో వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. తనిఖీల సమయాల్లో పోలీసులకు సహకరించాలని, ఎన్నికల సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని చంద్రగిరి డీఎస్పీ తెలిపారు.ముందస్తు అనుమతులు తప్పనిసరి....సార్వత్రిక ఎన్నికల షెడ్యూల విడుదల కావడంతో ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. రాజకీయ పార్టీల ప్రచార వాహనాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి, చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పలు కూడళ్లలో నేతల విగ్రహాలకు ముసుగులు వేయడంతో పాటు ఫ్లెక్సీలను తొలగించారు. ఇప్పటికే భారీగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, కరపత్రాలను, గోడపత్రికలను ఆయా పార్టీల నాయకులు తొలగించుకోవాలని అధికారులు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో దుకాణాలపై పెట్టిన హెూర్డింగ్లు తీసేయాలని సూచించారు.89 రోజుల పాటు అమలులో కోడ్...దాదాపు 89 రోజుల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. షెడ్యూల్ విడుదల అయిన శనివారం నుంచి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు 89 రోజుల పాటు కోడ్ వర్తించనుంది. కోడ్ అమల్లోకి రాగానే అన్ని ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, హెూర్డింగ్లు, బ్యానర్లు తొలగించారు.నియోజకవర్గంలో ఓటర్లు ఇలా....చంద్రగిరి నియోజక వర్గంలో శనివారం నాటికి ఓటర్ల సంఖ్య 3,08,143 కు చేరుకుంది. పోలింగ్ కేంద్రాలు 375 ఉన్నాయి. ఇక ఓట్ల తొలగింపు, బదిలీ, చేర్పులు, మార్పులకు అవకాశం లేదు. ఈమేరకు శనివారం ఈఆర్వో నెట్లో ఈ ప్రక్రియ నిలిపివేశారు. కొత్త ఓటు నమోదుకు ఫారం- 6 దాఖలు చేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. నామినేషన్ల ఆఖరు తేదీ పది రోజుల ముందు వరకు దాఖలైన ఫారం - 6 ధరఖాస్తులను పరిష్కరించి, ఓటు హక్కు కల్పించనున్నారు. ఏప్రిల్ 15 వరకు కొత్తగా ఓటు నమోదుకు వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటారు. ఇలా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి ఓటు హక్కు కల్పిస్తారు.పార్టీల ఫ్లెక్సీలు, గుర్తుల తొలగింపు....నేతల విగ్రహాలకు ముసుగు..సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తొలగించడం, పార్టీ గుర్తులపై తెల్లరంగు పూయడం, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగువేయడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండల కేంద్రంలో నరహరి పేట ప్రాథమిక ఉన్నత పాఠశాల, బొమ్మసముద్రం ప్రాథమిక ఉన్నత పాఠశాల ,కమ్మ తిమ్మపల్లి పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పరీక్ష సమయం కన్నా ముందే విద్యార్థులు పరీక్ష హాలు హాజరయ్యారు. విద్యార్థులను పోలీస్ సిబ్బంది వారు తనిఖీలు నిర్వహించి పరీక్ష హాలకు పంపడం జరిగింది. ఎండ తీవ్రత వల్ల పరీక్ష నిర్వహించే గదులలో త్రాగు నీటి వసతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయడం జరిగిందని చీఫ్ సూపర్ రెండింటి విజయ్ కుమారి తెలిపారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విలేజేటర్ సహాయంతో పరీక్షల ప్రశాంతంగా నిర్వహించామని చీఫ్ సూపర్డెంట్ విజయ కుమారి తెలిపారు. మండలంలోని మొత్తం విద్యార్థులు 309 మంది పరీక్షకు హాజరవడం జరిగిందని ఆమె తెలిపారు.

కర్ణాటక అక్రమ మద్యం పట్టివేత - వ్యక్తి అరెస్టు



విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బై రెడ్డిపల్లి మండలం దేవదొడ్డి క్రాస్ వద్ద కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తుండగా సోమవారం పలమనేరు డిఎస్పి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి ఎస్సై కృష్ణయ్య పట్టుకున్నారు. పోలీసులు సమాచారం మేరకు గంగవరంకు చెందిన చెన్నారెడ్డి అనే వ్యక్తి కర్ణాటక నుండి 20 బాక్సులు అక్రమ వైద్యం తరలిస్తుండగా బైరెడ్డిపల్లి పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి పై ఇదివరకే ఐదు కేసులు ఉన్నట్లు డిఎస్పి తెలిపారు.

తిరుచానూరులో 'మీతోనే.. మీ మోహిత్'కు అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ లక్ష్మీనగర్ నుంచి 'మీతోనే..మీ మోహిత్ ' కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మోహిత్ రెడ్డిని ఆదరించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో రకరకాల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు పండుగలు, పర్వదినాల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా కానుకలు అందజేసి రెట్టింపు ఉత్సాహాన్ని అందించారన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మీ చేస్తున్న విన్నపాలకు మహిళలు అంతేదీటుగా స్పందిస్తూ తప్పకుండా మోహిత్ ను ఆశీర్వదిస్తామని, అడగకుండానే అన్నీ చేస్తూ ప్రజలందరి బాగోగులు చూసుకోవడంలో చెవిరెడ్డిని మించిన నాయకుడు లేడన్న నిజాన్ని మోహిత్ రెడ్డి గెలుపుతో మరోసారి రుజువు చేస్తామంటూ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున యువత చెవిరెడ్డి లక్ష్మీ వెంట తిరుగుతూ కరపత్రాలను ప్రతి ఇంటికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వైఎస్ఆర్కాంగ్రెస్పార్టీనేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

అన్ని రాజకీయ పార్టీలు అనుసరించాలి

- రానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నాం

- కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డా జి. లక్ష్మీ శ

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని భారత ఎన్నికల కమిషన్ మార్చి16 న శనివారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, మన రాష్ట్రంలో నాలుగవ దశలో ఎన్నికలు జరగనున్నాయి అని, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకో వాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి. లక్ష్మీ శ తెలిపారు.సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వారి ఆధ్వర్యంలో ఎన్నికల సన్నద్ధత పైగుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని భారత ఎన్నికల కమిషన్ మార్చి16 న శనివారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని, మన రాష్ట్రంలో నాలుగవ దశలో ఎన్నికలు జరగనున్నాయని, అన్ని రాజకీ య పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు సువిధ యాప్ నందు దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. అలాగే ఏదేని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన అంశాలను గుర్తిస్తే వాటిని సి-విజిల్ యాప్ నందు ఫోటో, టెక్స్ట్, వాయిస్, వీడియో రూపంలో పంపవచ్చని వాటిపై 100 నిమిషాల్లోపు పరిష్కారం చూపించడం జరుగుతుందని తెలిపారు. సాక్షం యాప్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈఆర్ఓలు వారి పరిధిలో ఎంసిసి టీమ్ లు పక్కాగా పనిచేసేలా ఉండాలని సూచించారు. ఎన్ని కల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, ఉల్లంఘనలు ఉండ రాదని సూచించారు. స్టార్ క్యాంపెయినర్, వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల అభ్యర్థి వారి పర్యటనలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నిష్పాక్షిక ఎన్నికల నిర్వహ ణకు అవస రమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఈఆర్ఓ లు ధ్యానచంద్ర, అదితి సింగ్, కోదండ రామిరెడ్డి, చంద్రముని, నిషాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, రాంమోహన్ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష రాసి ...

ఈత కోసం వెళ్లి తిరిగిరాని లోకాలకు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : మండలంలోని గడ్డురు గ్రామానికి చెందిన జయప్ప కుమారుడు మహేష్ సోమవారం 10 వ తరగతి పబ్లిక్ పరీక్ష రాసి.. తిరిగి ఇంటికి వస్తూ మధ్యలో ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటనసోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే బైరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో మహేష్ పదవ తరగతి చదువుతున్నాడు. సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన రోజు ఈ దుర్ఘటన జరగడంతో అధికారులు, తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ఇతర వ్యాపకాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలతో పరీక్షలు రాయాల్సి ఉంది. అకస్మాత్తుగా మహేష్ మృతి చెందడం తో గడ్డురు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రుల రోదనలు చూసి ఆ గ్రామం కన్నీరు మున్నీరు అయింది.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-తొట్టంబేడు : తొట్టంబేడు పంచాయతీకి చెందిన పలువురు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన కుమారుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని ఆమె కోరారు. టీడీపీలో చేరిన వారిలో మల్లం శేషాచలం రెడ్డి, తిరుమలరెడ్డి, ఇందురెడ్డి ఉన్నారు.

తుడా ఛైర్మెన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సోలింగర్ మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తుడా ఛైర్మెన్,చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తమిళనాడు రాష్ట్రం సోలింగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పార్థిపన్ మర్యాదపూర్వ కంగా కలిశారు.సోమవారం తుమ్మలగుంట నివాసం వద్దకు విచ్చేసిన పార్థిపన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.సీఎం జగన్మోహన్ రెడ్డి ఇటీవల చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో ఘనంగా సత్కరించిన పార్థిపన్ అభినందనలు తెలియజే శారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఏఎంఎంకే దినకరన్ పార్టీ నుంచి ఆర్కోణం అభ్యర్థిగా పార్థిపన్ బరిలో నిలువనున్న నేపథ్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

1వ వార్డులో జోరుగా ఇంటింటి వైసిపి ప్రచారం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఒకటవ వార్డ్ కౌన్సిలర్ జేఎన్సి నర్సింలు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి సోమవారం రోజునఇంటింటా వైసిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇంటింటా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వైసి పార్టీని ఆదరించాలని కోరడం జరిగింది వార్డు పరిధిలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేయడానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట మాజీపార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రాబోయే 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రజలంతా గెలిపించాలని కోరుతున్నాను అన్నారు ఇంటింటా తిరుగుతుంటే ప్రజల నుండి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రజల సంక్షేమం కోసం నిత్యము తపనపడే నాయకులను గెలిపించుకొని రాబోయే రోజుల్లో వార్డును మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

- బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై వెంకట నరసింహ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రంలో రెండు కేంద్రాలుగా ఏర్పాటు చేశారు,(ఏ)కేంద్రంలో 6 గదులలో 191 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా సుమారు 170 మంది మాత్రమే హాజరయ్యారు 21 మంచి విద్యార్థులు గైరాజరయ్యారు, (బీ) కేంద్రంలో 8 గదులు ఏర్పాటు చేశారు 170 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా సుమారు 156 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రాలు పరీక్ష రాశారు, 14 మంది విద్యార్థులు గైరాజరయ్యారు, పరీక్ష కేంద్రాన్ని ఎస్సై వెంకట నరసింహ పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందిని అధిక సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేశారు, పరీక్ష కేంద్రాల చీఫ్ సంబంధం శెట్టి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఆదిశేషయ్య, మరో కేంద్ర చీప్ లక్ష్మయ్య, పివి రమణ, లు పరీక్షలు నిర్వహించారు, కేంద్రం నందు తాగునీటి సౌకర్యం వైద్య సౌకర్యం ఏర్పాటు చేశారు,

పోషన్ పక్వాడాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి 2, 3 అంగన్వాడి సెంటర్ నందు పోషణ్ పక్వాడ కార్యక్ర మం సోమవారం జరిగినది ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలకు సిడిపిఓ, సూపర్వై జర్ హెల్త్ ఎడ్యుకేటర్, సిహెచ్ ఓలు ఆరోగ్య విద్య బోధించారు గర్భవతులు పోషకాహారం తిన్నప్పుడే రక్తహీనతను, పోషకాహార లోపమును, నివారించవచ్చునని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండి సుఖ ప్రసవము జరుగునని ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేసుకోవాలని తల్లిపాలు కుటుంబ నియంత్రణ వ్యాధి నిరోధక టీకాలు యొక్క ప్రాముఖ్యత వ్యాధి నిరోధక టీకాలు ఆవశ్యకత వ్యక్తిగత శు భ్రత, వడదెబ్బ నివారణ, గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాధవి లత, ఎల్తేజికేటర్ సావిత్రి, సిహెచ్ భానురాధ, అంగన్వాడి సూపర్వైజర్ రమా దేవి , అంగన్వాడీ టీచర్లు కామాక్షి ,మంగమ్మ ఆశా జయమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు అభినందించేలా సేవలు అందించాలి

-ఎంపీపీ లతబాలాజీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ అధికారులు ప్రజలు అభినందించేలా సేవలు చేయాలని, అప్పుడే అధికారులకు ప్రజల నుంచి గుర్తింపు లభిస్తోందని ఎంపీపీ లత అన్నారు. సోమవారం కార్వేటినగరం సీహెచ్ నుంచి శ్రీకాళహస్తీ ఆస్పత్రికి సివిల్ సర్జన్ గా పదోన్నతిపై శ్రీకాళహస్తికి వెళ్లిన డాక్టర్ మురళీకుమార్ను ఎంపీపీ లత, వైద్యాధికారులు శాలువలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంఘా ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉన్న వారిని ప్రజలు దేవుడిగా భావిస్తారని, అలాంటి వారు రోగులకు స్నేహభావంతో చిరునవ్వుతో మరన్ని మెరుగైన సేవలు అందించినట్లయితే రోగుల గుండెల్లో మీ సేవలు స్థిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. అలాంటి కోవకు చెందిన డాక్టర్ మురళీ సీహెచ్సీ నుంచి వెళ్లడం భాదాకరమైనా, పదోన్నతిపై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సీహెచ్సీ సూపరెంటెండెంట్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైద్యసిబ్బందికి మార్గదర్శికంగా ఉంటూ రోగులతో స్నేహ భావంతో మెలుగుతూ వైద్య సేవలు అందిస్తూ వచ్చిన డాక్టర్ మురళీకి పదోన్నత రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వృత్తి రీత్య అంకిత భావంతో సేవలు అందించే వారికి ఎక్కడైనా అదే గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పలువురు వైద్య సిబ్బంది. ప్రజా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. ఈ క్రమంలో భాగంగా పదోన్నతిపై వెళ్లుతున్న డాక్టర్ మురళీకి పుష్పగు చ్చాలు అందించి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ,స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, డాక్టర్ గోపినాథ్, డాక్టర్ యూసఫ్, డాక్టర్ కీర్తి, డాక్టర్ భువనేశ్వరీ, డాక్టర్ శృతిభాగ్యం, పర్యవేక్షకులు అంబరీషీ రాజు, వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు. పదోన్నతిపై వెళ్లుతున్న డాక్టర్ మురళీని సన్మానిస్తున్న ఎంపీపీ లతబాలాజీ ఉన్నారు.

పదో తరగతి పరీక్షల నందు తొలిరోజు 74మంది గైర్హాజరు

విశాలాంధ్ర - నాయుడుపేట : పదోతరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి నాయుడుపేట పట్టణం నందు ఆరు పరీక్ష సెంటర్లలో అత్యంత గట్టుదిట్టమైన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య విద్యార్థులు పరీక్షలు రాశారు.ఆరు పరీక్ష కేంద్రాలలో పెల్లిరోజు తొలి రోజు 1359 మంది విద్యార్థులకు గాను,1285 విద్యార్థులు తెలుగు పరీక్షను రాశారు 74 మంది విద్యార్థులు గైర్హాజరైనారు. నారాయణ హై స్కూల్ నందు 230 మందికి గాను 213 మంది, జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు 253 మందికి గాను 242 మంది,గురుకుల పాఠశాల నందు 268 మందికి గాను 251 మంది, ఎల్ఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 207 మందికి గాను 197 మంది,సెయిం ట్ మేరీస్ హైస్కూల్ నందు 185 మందికి గాను 169 మంది,జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ నందు 216 మందికి గాను 213 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.పరీక్ష కేంద్రాలలో తాగునీరు, అత్యవసర మెడిసిన్ వంటి సదుపాయాలను అందుబాటులో ఉంచారు.ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరిగాయి.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులోవునట్లు మండల విద్యాశాఖ అధికారులు శాంతి, మునిరత్నం తెలియజేశారు.

మా భవిష్యత్తు ఎలా

బగ్గుమన్న వర్గపురు

ప్రశ్నించిన వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోట రాజేష్ నియమితులైన నాటి నుంచి పార్టీలు అందర్నీ కలుపుకొని వెళ్లడం లేదని ఏకపక్షంగా వ్యవహరిస్తు న్నారని మా భవిష్యత్తు ఎలా అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆరణి విద్యానాథ్ రెడ్డి సోమవారం కార్యక ర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 28 పంచాయతీల నుండి ముఖ్యమైన వ్యక్తులతో పెద్దరెడ్డి రామచంద్ర రెడ్డి సభలు విజయవంతం చేయడానికి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఇందులో భాగంగా వైస్ ఎంపీపీ బండి ముని కృష్ణారెడ్డి, ఆయనతోపాటు ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీ కన్వీనర్ తో మాట్లాడుతూ మండలంలో చోటు చేసుకుంటున్న రాజకీయ సమీకర ణలలో పార్టీకి సేవలు అందించిన మమ్మలను పక్కనపెట్టి కొత్తగా నియమితులైన నియోజకవర్గ అభ్యర్థి మరో వర్గంతో పార్టీ కార్యక్ర మాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఒక వర్గంతో గెలుపు సాధ్యమా.. మండల అధికార పార్టీలో వర్గపోరు తారస్థాయికి చేరుకుంది. ఇటీవల ఈ పంచాయతీ పెద్దిరెడ్డి వద్దకు వెళ్ళింది.వారితో మాట్లాడి బుజ్జగించడంతో కొంతమేరకు సద్దుమణి గింది.దీంతో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అంతా సర్దుకుపోయినట్టేనని అధిష్ఠానం భావించింది. అయితే చాప క్రింద నీరులా విభేదాలు తారాస్థాయికి చేరుతున్నా యి.ఈసీ ఎన్నికల షెడ్యూలును, వైసీపీ అధిష్ఠానం అభ్యర్థుల జాబితానూ విడుదల చేసిన నేపథ్యంలో జరిగిన పరిణామాలు పార్టీ వర్గాలను కలవరపా టుకు గురిచేస్తున్నాయ న్నారు. అసమ్మతి నేతల బలాన్ని పక్కన పెడితే ఎన్నికల ప్రారంభంలో ఇలాంటి ప్రచారం పార్టీ విజయావ కాశాలను గణనీయంగా దెబ్బతీస్తుందని శ్రేణులు ఆందోళన చెందుతున్నామన్నారు. నాలుగు రోజుల క్రితం ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన సమయంలో పార్టీకి సంబంధించిన నాయకులను ఎవరికి పిలుపు లేకుండా ప్రసారం చేయడం మా మనోభావాలు దెబ్బతిన్నయన్నారు వైసీపీలో ఇటీవల సద్దుమణిగి నట్టు కనిపించిన అసమ్మతి ఎన్నికల ప్రచారంలో ఒక్కసారిగా భగ్గుమన్నాయి.జిల్లా వైసీపీలో వర్గపోరు కొనసాగుతోంది. దీనివల్ల పార్టీకి కచ్చితంగా నష్టం కలుగుతుందని వైసీపీ శ్రేణుల్లో అలజడి మొదలైంది. ఎవరికి వారు గ్రూపు రాజకీయాల్లో తలమునకలవు తున్నారు. పార్టీ పరిస్థితి ఇలాగే ఉంటే మా భవిష్యత్తు ఏమిటి అని కొంతమంది నాయకులు గళం విప్పారు.కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. మండలంలో ప్రతి పంచాయతీలో గ్రూపులు, విభేదాలు, అసంతృప్తుల కారణంగా కొందరు ముఖ్య నాయకులు పార్టీని వీడుతునున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో మరింత మంది పార్టీని వీడే అవకాశముందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. ఈ విధంగా వర్గ పోరు ఉంటే పెదిరెడ్డి సభను ఎలా విజయవంతం చేయాలని వారు వాపోయారు, వర్గ పోరును ఈ విధంగా పెంచి పోషిస్తే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామన్నారు, అనంతరం మండల పార్టీ కన్వీనర్ వారితో బొజ్జగించే కార్యక్రమం చేపట్టారు, ప్రతి రెడ్డి సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలి అన్నారు విభేదాలు పక్కన పెట్టండి వివాదాల సృష్టించు కోకుండా సార్వత్రికి ఎన్నికలు జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రి చేయడానికి చేయి చేయి కలిపి గడపగడప తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో, జెస్సిస్ కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, సురుటుపల్లి దేవ స్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, తిరుపతి పార్లమెంటరీ బీసీ సెల్ కార్యదర్శి కేఎం రాజా, తులసి యాదవ్, ఇమామ్ భాష, సీనియర్ నాయకుడు ముని రత్నం నాయుడు, వెంకట యాదవ్, కారణి హరిబాబు, కేతారిహరి ప్రసాద్, గిరి రెడ్డి, ఆలత్తూరు ఎంపీటీసీ భర్త కోగిల రమేష్, చలపతి, బాల శేఖర్, తిరుపాల్, శంకరయ్యయాదవ్ ,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం : కమిషనర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఒకటో పట్టణానికి మంగళవారం నీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గూడూరుకు నీటి సరఫరా అయ్యే కండలేరు పైపులైను తురిమెళ్ళ గ్రామం వద్ద లీకవడంతో మంగళవారం నీటి సరఫరా ఉండదన్నారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి బుధవారం యథావిధిగా నీటి సరఫరా చేస్తామన్నారు. ఈ అంతరాయానికి పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కాగా రెండు రోజులుగా గూడూరులోని పలు ప్రాంతాలలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

చంద్రగిరిలో ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలంలో 10వ తరగతి పరీక్షలు సోమవారం తెలుగు తో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో ఏడు పరీక్షా కేంద్రాలలో 1132 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1098 మంది హాజరు కాగా 34 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి లలిత కుమారి తెలిపారు. చంద్రగిరి ప్రభుత్వ బాలుర పాఠశాలలో 218 మంది విద్యార్థులకు గాను 208 మంది విద్యార్థులు హాజరై 10 మంది విద్యార్థులు గైర్హాజరైనారు. చంద్రగిరి ప్రభుత్వ బాలికల పాఠశాలలో 220 మంది విద్యార్థులకు గాను 219 మంది విద్యార్థులు హాజరై ఒకరు గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ హై స్కూల్ తొండవాడలో 197 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 195 మంది విద్యార్థులు హాజరై యిద్దరు గైర్హాజరయ్యారు. శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ చంద్రగిరి కేంద్రంలో 200 మంది విద్యార్థులకు 199 మంది విద్యార్థులు హాజరై ఒక్కరు గైర్హాజరయ్యారు. శ్రీ చైతన్య తొండవాడ కేంద్రంలో 139 మంది విద్యార్థులకు 139 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ హైస్కూల్ ఎ. రంగంపేట కేంద్రంలో 83 మంది విద్యార్థులకు గాను 66 మంది విద్యార్థులు హాజరై 17 మంది గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ హైస్కూల్ పనపాకం కేంద్రంలో 75 మంది విద్యార్థులకు గాను 72 మంది విద్యార్థులు హాజరై ముగ్గురు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారిని లలిత కుమారి తెలిపారు. మండలంలోని అన్ని కేంద్రాలలో సోమవారం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ఆమె తెలిపారు.

సత్యవేడులో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడులో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాం తంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పట్టణంలోని బాలుర గురుకుల పాఠశాల కేంద్రంలో 244 మంది విద్యార్థులు గాను 241 మంది పరీక్షలకు హాజరైనట్టు సంబంధిత పరీక్షల ప్రధాన అధికారి మారయ్య, డిపార్ట్మెంట్ అధికారి రమేష్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్ఐ వీరాంజనేయులు తమ సిబ్బందితో పరీక్షా కేంద్రాలను సందర్శించి మాస్ కాపింగుకు తావులేకుండా ఎప్పట కప్పుడుప ర్యవేక్షి స్తూఉండాలనిపోలీస్‌సిబ్బందికిసూచించారు.

వైసీపీ నుంచి టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు రూరల్ మండలం కేబీఆర్ పురం గ్రామపంచా యతీ నుంచి వైసీపీకి చెందిన 20 కుటుంబాలు నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ గారి సమక్షంలో టిడిపిలో చేరారు. పుత్తూరు రూరల్ మండలం కేబీఆర్ పురం గ్రామపంచాయతీలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో దేవసేనాపురం గ్రామం నుంచి వెంకటేష్, వెంకటేష్ రెడ్డి, మణిరెడ్డి, వాసు రెడ్డి, పాండు రెడ్డి, చెంచయ్య, శంకర్ రెడ్డి, బాలాజీ రెడ్డి, సంతోష్, మునస్వామి, దూర్వాసులు,కేబీఆర్ పురం ఏఏడబ్ల్యు నుంచి శివకుమార్, శివయ్య, చెంచయ్య, కేబీఆర్ పురం హెచ్ డబ్ల్యూ నుంచి సొరకాయలు, నరసింహులు, మోహన్ రాజ్, రాజగోపాల్, సంతోష్‌లుఉన్నారు. ఈసందర్భంగాగాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ 10 సంవత్సరాలనుండి వైసీపీ పాలనలో మంత్రి, ఏ పి ఐ ఐ సి చైర్మన్ గా ఉండి నగరి నియోజకవర్గం కు ఎలాంటి ప్రయోజనం లేదని, తన గెలుపుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరం కలిసి నగరి ను బాగుచేసుకుందాం, అభివృద్ధి చేసుకుందాం అని విజ్ఞప్తి చేసారు..

ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మండలం లో 9 ప్రభుత్వ మరియు 13 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 6 పరీక్షా కేంద్రాలైన గవర్నమెంట్ హై స్కూల్, పలమనేరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు , పలమనేరు,గవర్నమెంట్ జూనియర్ కళాశాల , పలమనేరు, ఓ ఎల్ ఎల్ ప్రైవేట్ పాఠశాల, పలమనేరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొలమాసనపల్లి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంగరగుంట కేంద్రాలలో 1334 మంది విద్యార్థులకు గాను 1309 మంది విద్యార్థులు సోమవారం తెలుగు పరీక్ష ను ప్రశాంత వాతావరణం లో వ్రాయడం జరిగింది. ఈ 6 పరీక్షా కేంద్రాలలో విద్యార్థులందరికి ఫర్నిచర్ , త్రాగునీరు, మరుగు దొడ్లు సౌకర్యం, వైద్య సదుపాయం అందుబాటు లో వున్నవి. మండలంలో ఏ పరీక్షా కేంద్రం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు అని మండల విద్యా శాఖాధికారిణి -1 పి . లీలారాణి , మండల విద్యా శాఖాధికారిణి -2 సి. బాలసుందరం తెలియజేశారు.

కోలా ఆనంద్ పై దుష్ప్రచారం చేయడం బాధాకరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పై కొందరు దుష్ప్రచారం చేయడం బాధాకరమని ఆ పార్టీ నేతలు ఖండించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బీజేపీ కార్యాల యంలో ఆ పార్టీ నేతలు సోమవారం మీడియాతో మాట్లాడారు. కోలా ఆనంద్ ఇతర పార్టీ నేతల వద్ద రూ.కోట్లు తీసుకుని పోటీ నుంచి విరమించుకున్నారని ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. ఈ దుష్ప్రచారం తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డబ్బు తీసుకుని అమ్ముడు పోయే నేత కోలా ఆనంద్ కాదన్నారు. అలా అయితే ఇప్ప టికే రూ.వందల కోట్లు సంపాదించి ఉండేవారన్నారు. కోలా ఆనంద్ ఎదగకూడదనే ఉద్దేశ్యంతో కొన్ని శక్తులు ఆయనకు వ్యతిరే కంగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఇది ప్రజలు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు. 2019లో సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా కోలా ఆనంద్ పోటీ చేశారన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా పోటీ చేయాలనే ఉద్దేశ్యంలో కోలా ఆనంద్ మూడు నెలలుగా ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉన్న నియోజకవర్గాల్లో శ్రీకాళహస్తి కూడా ఒకటి అన్నారు. బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటులో శ్రీకాళహస్తికి మొదటి స్థానం వచ్చిందన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థిగా శ్రీకాళహస్తి నుంచి కోలా ఆనంద్ పేరు అధిష్టానం వద్ద పరిశీలనలో ఉందన్నారు. అంతలోనే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తమ అభ్యర్థిని శ్రీకాళహస్తికి కూడా ప్రకటించడంతో గందరగోళం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి కేటాయించే పది శాసనసభ స్థానాల్లో శ్రీకాళహస్తికి సబం ధించి కోలా ఆనంద్ కు తప్పకుండా కేటాయిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. అందుకే తాము ఇంకా ఎన్నికల ప్రచారం చేస్తున్నామన్నారు. తమ నేత కోలా ఆనంద్ టికెట్ కోసం ఢిల్లీలోనే మకాం వేశారన్నారు. బీజేపీ అధిష్టానం తప్పకుండా కోలా ఆనంద్ ను ఆశీర్వదిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలో మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, జీవీ అమరనాథ్, గరికపాటి రమేష్ బాబు, కొండేటి గోపాల్, భరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ప్రకటించడం... ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. ఇప్పటికే పలు గ్రామాల నుంచి వైసీపీ అసమ్మతివాదులు తెలుగుదేశం గూటికి చేరిన సంగతి తెలిసిందే. తాజాగా సోమవారం శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి వైసీపీ నాయకులు, పట్టణంలోని వీఎం పల్లి యువత టీడీపీ తీర్థం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. టీడీపీలో చేరిన వారిలో టి.నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుబ్బరామిరెడ్డి, నాగరాజు, బాలసుబ్ర మణ్యం రెడ్డి, తిరుపాల్, రవి, సుధాకర్, మునికృ ష్ణయ్య, పి. ముని కృష్ణయ్య, బి.బాలసుబ్రణ్యం రెడ్డి, సురేష్, చెంచుకృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, మోహన్ రెడ్డి, జయగోపాల్, వినోద్, సాయిరాం, వెంకటేష్, కుమార్, చందు, శివ, మాధవయ్య, హనుమాన్ రెడ్డి, తేజ కుమార్, భాస్కరయ్య, చంద్రయ్య, హేమంత్, వెంకటేష్... శ్రీకాళహస్తి పట్టణం వీఎం పల్లి నుంచి సీహెచ్ మోహన్, పసల సాయిదుర్గ, షణ్ముగం, సుబ్రహ్మణ్యం వారి మిత్ర బృందం సుమారు 200మంది ఉన్నారు.

బర్రి సుదర్శన్ రెడ్డితో బియ్యపు మధు భేటీ..!

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీసీడ్స్ మాజీ డైరెక్టరు బర్రి సుదర్శన్ రెడ్డితో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సోమవారం భేటీ అయ్యారు. శ్రీకాళహస్తి మండలం ఎగువవీధిలోని బర్రి సుదర్శన్ రెడ్డి స్వగృహంలో సుమారు రెండు గంటల పాటు జరిగిన భేటీలో పలు అంశాలు చర్చించిటనట్లు తెలిసింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించడానికి సహకరించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి ఈ సందర్భంగా బర్రి సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. 2019 ఎన్నికల తరువాత రాజకీయంగా తమ కుటుంబానికి జరిగిన అన్యాయం, అవమానం గురించి బర్రి సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేకు వివరించినట్లు తెలిసింది. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం, నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉన్న తమ కుటుంబానికి ఈ ఐదేళ్లలో ఏం చేశారో చెప్పాలంటూ ఎమ్మెల్యేను సున్నితంగానే సుదర్శన్ రెడ్డి నిలదీసినట్లు తెలిసింది. తమకు ఏదైనా పనులు కావాలంటే పీఏల దగ్గర ఫోన్ చేయించుకోవాల్సి రావడం బాధగా ఉందంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితులు సృష్టించి... ఇపుడు మళ్లీ ఎన్నికల్లో సాయం చేయమని కోరితే తాము ప్రజలకు ఏం సమాధారం చెప్పాలని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. తన చుట్టూ ఉన్న కొంతమంది వ్యక్తుల వలన తప్పులు జరిగాయని... ఇకపై ఆ పొరబాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటానని... రాబోయే ఎన్నికల్లో తనకు తప్పకుండా సహకరించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి కోరినట్లు తెలిసింది. అయితే బర్రి సుదర్శన్ రెడ్డి ఆయనకు ఎలాంటి హామీ ఇవ్వలేదు. తన సోదరుడు బర్రి హేమభూషణ్ రెడ్డి వచ్చిన తరువాత చర్చించి తగు నిర్ణయం తీసకుంటామని సుదర్శన్ రెడ్డి చెప్పినట్లు సమాచారం. తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బర్రి హేమభూషణ్ రెడ్డి కుటుంబం ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సతీష్ బాబు

విశాలాంధ్ర - గూడూరు : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా అమరాపు సతీష్ బాబును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ సాకే శంకర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం సతీష్ బాబు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర స్థాయి పదవిని పొందేందుకు సహకరించిన ఏఐసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలారెడ్డికి, ఏపీ ఎస్సీ సెల్ చైర్మన్ సాకే శంకర్, ఉపాధ్యక్షులు కొరివి విజయ్ కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఏఐసీసీ నాయకుడు కొప్పోలు రాజు, స్థానిక నాయ కులు వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

కోనేటి ఆదిమూలం టిడిపి అభ్యర్థిత్వంపై
ఆగని నిరసనల హోరు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం అభ్యర్థి త్వంపై నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల నిరసన హోరు మిన్నంటుతుంది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆదిమూలం ఐదేళ్లు పాటు స్థానిక తెలుగు తమ్ములపై చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు మరిచిపోయి ఆయనతో కలిసి ఎలా పని చేయాలని మండిపడు తున్నారు.

సత్యవేడు టిడిపి అభ్యర్థిగా ఆదిమూలం పేరును అధిష్టానం ఖరారు చేసినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతిరోజు తెలుగు తమ్ముళ్లు నిరసనలు చేస్తూ అభ్యర్థి మార్పు విషయాన్ని ఒకసారి పరిశీ లించాలని కోరుతూ తెలుగు తమ్ముళ్లు అధిష్టానానికి తమ విజ్ఞప్తి చేస్తు న్నారు. ఈ మేరకు సోమవారం సత్యవేడులోని బేరిశెట్టి కల్యాణ మండపంలో టిడిపి నాయకులు సమావేశమై అధిష్టానం తీరుపై నిరసన గళం వినిపించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఆదిమూలం టిడిపిని టార్గెట్ చేసుకొని నియోజక వర్గంలో టిడిపి పార్టీ లేకుండా చేయాలని కంకణం కట్టుకుని కార్యక ర్తలపై అక్రమ కేసులు బనాయించి,మానసికక్షోభకు గురి చేసిన విష యాన్ని మర్చిపోలేమన్నారు. నియోజకవర్గంలో టిడిపి నామరూ పాలు లేకుండా చేయాలని కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా నామినేషన్లు వేసిన అభ్యర్థులకు భయభ్రాంతులకు గురిచేసి,ఆదిమూలం పాల్పడిన అరాచక వైనం టిడిపి కార్యకర్తలు మదిలో మెదలాడు తున్నట్టు గుర్తు చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకొని టిడిపి కార్యకర్తలను అనుక్షణం ఆయన వెంటాడి వెంటాడి అక్రమ కేసులతో హింసించి తమ కుటుంబాలలో అశాంతి నెలకొల్పారని వాపోయారు. వైసీపీలో చెత్తగా మారిన ఆదిమూలం టిడిపిలో బంగా రంగా ఎలా మారారని నియోజ కవర్గంలో ప్రజలు ఎదురు తిరిగి తమను ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని వాపో యారు. ఐదేళ్లు టిడిపి జెండాలు పట్టుకున్న కార్యకర్తల కుటుంబాలను హింసించిన ఆదిమూ లంకు మద్దతుగా ఇప్పుడు ఎలా పని చేస్తారని తమ ఇళ్లల్లో ఆడవాళ్లు,పిల్లలు కూడా అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆవేద నను అధిష్టానం దృష్టిలో ఉంచుకుని ఆదిమూ లను తప్పించి మరో కొత్త వ్యక్తికి ఇక్కడ అభ్యర్థిగా ప్రకటి ంచాలని కోరారు. లేదని ఆదిమూలంనే కొనసాగిస్తే ఇక్కడ కార్యకర్తలు ఎవరు పనిచేసే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, రాధాకృష్ణ,పరుచూరి శివకు మార్, పరంధామయ్య, శివయ్య శెట్టి, అమాస రెడ్డి, ధన శేఖర్,వినా యకం,దేవేంద్రన్ , వెంకటేశులు, సుబ్రహ్మణ్యం, సంతోష్ కుమార్, శివయ్య నాయుడు, మోహన్, హేమభూషణం రెడ్డి,గజేంద్ర పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడితే అవమానాలు: వేనాటి సుమంత్ రెడ్డి

విశాలాంధ్ర– సూళ్లూరుపేట: గడిచిన రెండు రోజుల క్రితం సూళ్లూరుపేట నియోజకవర్గంలో మాజీ టీటీడీ బోర్డు మెంబర్ వేనాటి. రామచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేయడంతో దానికి ప్రతిస్పందనగా సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల్ల సుబ్రహ్మణ్యం వేనాటి రామచంద్రారెడ్డి పై ప్రతి వాదించడం సరైన పద్ధతి కాదని, పార్టీ కోసం కష్టపడితే అవమానాల అంటూ వేనాటి రామచంద్రారెడ్డి తనయుడు వేనాటి. సుమంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు..ఏ రోజు తెలుగుదేశం పార్టీ మా కుటుంబాన్ని గౌరవించిందని ఏ రోజు మా నాన్నగారిని గౌరవించి ఉన్నత పదవులు కట్టబెట్టిందో గౌరవ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల. సుబ్రహ్మణ్యమే చెప్పాలి అంటూ టిటిడి బోర్డు మాజీ బోర్డు మెంబర్ రామచంద్రారెడ్డి తనయుడు వేనాటి సుమంత్ రెడ్డి మీడియా సమావేశంలో నెలవల సుబ్రహ్మణ్యం కు ప్రతి సవాల్ విసిరారు.. గడిచిన ఎన్నికలకు అన్నింటికీ ఆరు పర్యాయాలు మా నాన్నగారు పెత్తనంతోనే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను కేటాయించడం జరిగిందని ,,నెలవల సుబ్రహ్మణ్యం చెప్పడం సబబు కాదని,, మా నాన్నగారికి పదవులు అప్పజెప్పినట్లు నెలవల మాట్లాడడం సరైన పద్ధతి కాదంటూ మీడియా సమావేశంలో సుమంత్ రెడ్డి మాట్లాడారు. గతంలో నెల్లూరు జిల్లా జడ్పీ చైర్మన్ ఎన్నికల్లో మా నాన్నగారిని కావాలనే టిడిపి నాయకులు ఓడించారని ఆ ఎన్నికల్లో కోట్ల రూపాయలు ధారపోసుకొని టిడిపి పార్టీకి ధార దత్తం చేశాం ,,అంతేకానీ ఏనాడు మా కుటుంబానికి టిడిపి అధిష్టానం వారు మాకు పదవులు కట్టబెట్టలేదంటూ ఎద్దేవా చేశారు, మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులకు మాత్రమే ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారు. పార్టీ మా కార్యకర్తలకు ఏం చేసింది, ఫ్యామిలీలో చిచ్చుపెట్టే ప్రశ్నలు వేయడం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మా సతీష్ అన్న కన్నా పార్టీ కాండేట్ ని ఎంపిక చేసేటప్పుడు మా అన్నతో ఏమన్నా డిస్కషన్ చేశారా , మేమే నియంత మేము చెప్పిన వాళ్ళకి సీటు ఇవ్వాలి ,నేను చెప్పినట్లే పని చేయాలంటూ నియంతగా వ్యవహరిస్తున్నారని సుమంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవం లేని దగ్గర ఉండడం కరెక్ట్ కాదన్నారు. అందుకే పార్టీని విడి వెళ్ళామన్నారు. ఇకనైనా నెలవల సుబ్రహ్మణ్యం గుర్తించుకొని వేనాటి కుటుంబానికి ఏం సహాయ సహకారాలు అందించారు బహిర్గతంగా మీడియా ముందుకు రావాలని వేనాటి సుమంత్ రెడ్డి మాట్లాడారు.

ఘనంగా మేడసాని పురుషోత్తమ నాయుడు

జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – తిరుపతి : భారతీయ జనతా పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ మేడసాని పురుషోత్తమ నాయుడు జన్మదిన వేడుకలను తిరుపతి కపిలతీర్థం వద్దగల శ్రీ పద్మావతి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి వృద్ధులకు పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడసాని పురుషోత్తమ నాయుడు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను ఇలా వృద్ధుల మధ్య జరుపుకోవడం, వృద్ధులకు సేవ చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించిన అభిమానులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తిరుపతి అసెంబ్లీ విస్తారక్ మరియు మాజీ ఓబీసీ మోర్చా చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటేష్ యాదవ్, జనార్దన్, సచిన్, డి.వి.రమణ పాల్గొన్నారు.

సదుంలో రేపు బైక్ ర్యాలీ

విశాలాంధ్ర – సదుం : సదుం మండలంలో వైసీపీ ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిధున్ రెడ్డి కి మద్దతుగా మంగళవారం బైకు ర్యాలీ నిర్వహించి నట్లు జడ్పిటిసి సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. పాలమంద నుండి ఉదయం 7 గంటలకు ర్యాలీ పరారంభమై 79 ఏ చింతమకులపల్లి, చింతా వారి పల్లి , ఉటుపల్లి ,కంభం వారి పల్లి, రెడ్డివారిపల్లి, తాటిగుంట పాలెం మీదుగా సాగుతుంది అని తెలిపారు.

లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో నలుగురుకి స్వల్ప గాయాలైన సంఘటన సోమవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వైపు వస్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు రైల్వే స్టేషన్ సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొంది. ఈ సంఘటనలో ముగ్గురు ప్రయాణీకులతో పాటు, బస్సు కండక్టర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ మితిమీరిన పని ఒత్తిడి కారణంగా నిద్రలేమితో బస్సును వెనకనుంచి ఢీకొట్టినట్లు సమాచారం. గత కొంతకాలంగా శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో డ్రైవర్లపై పని ఒత్తిడి ఎక్కువ అవుతుందని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు డ్రైవర్లు కూడా అను ఒత్తిడి తాళలేక అనారోగ్య సమస్యలతో మృతి చెందిన సంఘటన కూడా చోటుచేసుకున్నాయి. అయితే సోమవారం జరిగిన ఘటనలో డ్రైవర్ నిద్రలేమి కారణంగా లారీని ఢీ కొట్టినా ఎవరికి తీవ్ర గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు.

టిడిపి కార్యకర్తలపై దాడి

విశాలాంధ్ర –చిత్తూరు: నగరంలోని మురుకం బట్లులో సోమవారం పలువురు టిడిపి కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఇటీవల మురుకం బట్లుకు చెందిన కొందరు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. దీన్ని జీర్ణించుకోలేని కొందరు వైసిపి కార్యకర్తలు వారిపై దాడికి పాల్పడ్డారు దీంతో కొందరు టిడిపి కార్యకర్తలు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే చిత్తూర్ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరులో కొందరు వైసీపీ నేతలు రౌడీలుగా చలామణి అవుతూ టిడిపి కార్యకర్తలపై దాడులు చేయడం మరికొందరికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. మురుకంబట్లులో జరిగిన ఘటనపై పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు.

సదుంలో కాలిన ఎలక్ట్రికల్ స్కూటర్

విశాలాంధ్ర – సదుం : సదుం మండలం చెరుకు వారి పల్లెకు చెందిన సతీష్ రెడ్డి ఎలక్ట్రికల్ వెహికల్ కాలిపోవడం జరిగింది. సతీష్ రెడ్డి భార్య నిత్య తన సొంత పనుల నిమిత్తం సదుం మండలానికి వచ్చి పని పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో నడిగడ్డ సమీపంలో ఎలక్ట్రికల్ వెహికల్ నుండి పొగ రావడంతో తాను గమనించి బండిని నిలిపి పక్కకు రావడంతో బండి కాలిపోవడం జరిగింది. ఈ వెహికల్ ను సుమారుగా రెండు సంవత్సరాలకు ముందు కొనడం జరిగింది . తిరుపతి జుజుశ్రీబీశీ 7స్త జాతీశీ ఎలక్ట్రికల్ వెహికల్ షోరూమ్ నందు కొనుగోలు చేసినట్లు అని బాధితురాలు తెలిపారు . పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

ఎన్నికలలో సైకిల్ గుర్తు కు ఓటేసి నాని ని గెలిపించండి

పులివర్తి నాని సోదరి : ధనలక్ష్మి

విశాలాంధ్ర – పాకాల : ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటేసి చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సోదరి ధనలక్ష్మి ప్రజలను కోరారు. సోమవారం పాకాల మండలం లోని చిన్న గోర్పాడు గ్రామపంచాయతీలో ధనలక్ష్మి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారెడ్డిపల్లి, శ్రీరామాపురం, కొత్త పడ్డి పల్లి , గూడార్లబండ ,కొత్తూరు , ముత్తినేని వారి పల్లి, దిగువ గొల్లపల్లి , దిగువ గొల్లపల్లిహరిజనవాడ ,తోటి హరిజనవాడ ,చిన్న గోర్పాడు , బిల్లయ్య గారి పల్లి, బిల్లయ్య గారి పల్లి హరిజనవాడ గ్రామాలలో ఇంటి ఇంటికి వెళ్లి మిని టిడిపి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మేనిఫెస్టోలోని వివిధ పథకాలతో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని పులి వర్తి నాని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. కావున వచ్చే ఎన్నికలలో నానిని గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరిగిన తొలి రోజు పది పరీక్షలు

విశాలాంధ్ర – చిత్తూరు : రామకుప్పం మండల వ్యాప్తంగా తొలి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖాధికారి మహబూబ్ బాషా తెలిపారు ఈ సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు 725 మంది విద్యార్థినీ విద్యార్థుల కు గాను 704 మంది పరీక్ష రాశారు వివిధ కారణాల వల్ల 21 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం తదితరాలను కల్పించడం జరిగిందని తెలిపారు

అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధం

రానున్న ఎన్నికల్లో కూటమిదే అధికారం

విశాలాంధ్ర – పలమనేరు : జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన స్థానిక నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... ప్రజా సంకల్ప సభ ఘనంగా విజయవంతమైందన్నారు.వైకాపా ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజాగళం సభకు లక్షల్లో జనం తరలివచ్చి తమ మద్దతు తెలిపడమే నిదర్శనమన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిందని రాష్ట్రంలోని వైకాపా మంత్రులు అభివృద్ధిలో పోటీ పడాల్సింది పోయి అవినీతిలో పోటీ పడుతున్నారన్నారు.జగన్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని అన్ని వర్గాలకు అర్థమైందని వైసీపీ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ అధ్వాన్నంగా మారాయన్నారు. జగన్ పాలన ఆర్థిక దుర్వినియోగం, అవినీతిలకు మారుపేరుగా మారిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెదేపా జనసేన భాజపా కూటమి ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఖాజాపీర్, ఉమర్, నాగరాజు, మదన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర – పాకాల: పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీ దామలచెరువు సత్రం సమీపంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. లయన్స్ క్లబ్ సభ్యురాలు లయన్ కొనుదుల నిశిత తండ్రి గుడివాడ నివాసి కొనుదుల చక్రధర్ చౌదరి సంస్మరణార్థం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఉచితంగా భోజనాలు అందించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు మాట్లాడుతూ గొప్ప మనసున్న మంచి వ్యక్తి చక్రధర్ చౌదరి దూరం కావడం తీరని లోటు అని ఆయన సంస్మరణార్థం ప్రతి సంవత్సరం కొందరి ఆకలి తీర్చడం గొప్ప కార్యక్రమం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ జి రామయ్య, పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ నెల్లూరు ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

తలకోన నీటి సాధన కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర – తిరుపతి: తలకోన నీళ్లను చెరువులకు మళ్లించే కార్యక్రమాన్ని చేప దతారా లేదా ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని తలకోన నీటి సాధన కమిటీ డిమాండ్ చేసింది. ఈరోజు ఎర్ర వారి పాలెం అంబేద్కర్ విగ్రహం ముందు తలకోన నీటి సాధన కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తలకోన నీటి సాధన కమిటీ గౌరవాధ్యక్షుడు కే కుమార్ రెడ్డి మాట్లాడుతూ తలకోన అడవుల్లో పడుతున్న వర్షపు నీళ్లు బాకరాపేట నుంచి ఎల్లమంద దాకా కొన్ని వందల సెలయేళ్లు ఈ ప్రాంతంలో ప్రవహిస్తున్నాయి ఈ నీటిని నిలిపి ఎర్రవారిపాలెం, చిన్నగొట్టిగల్లు, రొంపిచర్ల మండలాల్లోని చెరువులన్నిటికీ నింపితే ఈ ప్రాంతం సస్యశ్యామలమైపోతుందని, అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని పట్టించుకోకుండా తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసం వ్యక్తుల ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారు . ఈ మూడు మండలాల్లో ఉన్న ప్రజలకి ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో చేపట్టలేదని తెలియజేశారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి ఈ ఎన్నికల్లోనైనా తలకోన నీటి ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు అడగాలని తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజలు కూడా ఈ ప్రాజెక్టును చిత్తశుద్ధితో పూర్తి చేయగలిగే వారికే ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కుల వేదిక కన్వీనర్ కే మురగా రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తలకోన నీటి సాధన కోసం సమైక్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తలకోన నీటి సాధన కమిటీ నాయకులు పాటూరి రెడ్డెప్ప కాల్వపల్లి అంజయ్య,ఈశ్వరయ్య, సుబ్రముఖ్యం,బాలక్రిష్ణయ్య ,నాగముని ,రమణారెడ్డి. , ముని రెడ్డి. చంద్రానారియల్ శిద్దయ్య రమిష్ పాల్గొన్నారు

మదర్ థెరిసా విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర – గంగవరం: మండలంలోని మదర్ థెరిసా ఎం బీ ఏ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికై నట్లు కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ఎడ్ వేదా కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూ లో కళాశాలకు చెందిన 22మంది విద్యార్థులు హె ఆర్ ఈ స్యూటివ్ లు గా ఎంపికైనట్లు తెలిపారు. వీరికి నెలకు నాలుగు లక్షల నుండి ఏడు లక్షల వరకు ఉందని తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం రాజేంద్ర రెడ్డి, సునీల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ పార్టీ నేతలు మండల పరిధిలో ప్రచారం

రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర – సోమల: సోమల మండలం లో 19 వతేది 20 వ తేదీ లలో డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల తో రాబోవు ఎన్నికల నేపథ్యంలో బాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి సోమవారం సోమల లో మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు తో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమల మండలం లోని అభిమానులు ,నాయకులు ,తాజా ,మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని రాష్ట్రం లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఓటర్లు తెలియజేయాలని కోరారు. తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి నే చూడాలని సమావేశంలో కోరారు. ప్రతి ఒక్కరు వైకాపా విజయానికి కృషి చేయాలని కోరారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలో తొలిరోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యాశాఖ అధికారులు పట్టణంలో ఏడు పరీక్షా కేంద్రాలనుఏర్పాటు చేశారు. 1385 మంది విద్యార్థులకు గాను 35 గైర్హాజరయ్యారు. తొలిరోజు పరీక్ష రాసేందుకు పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, ఆయా స్కూళ్ల ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

విశాలాంధ్ర – తడ : మండల కేంద్రమైన తడలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , బాలికల ఉన్నత పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం 8 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రం వద్ద చేరుకొని తమ తమ హాల్ టికెట్ నెంబర్లు రూములు వెతుక్కోవడం ప్రారంభమైంది. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో మంది హాజరు కావలసి ఉండగా 213 మంది విద్యార్థులకు గాను 145 మంది విద్యార్థులు హాజరయ్యారని తడ బాలికల ఉన్నత పాఠశాలలో 170 మందికి గాను 160 మంది పరీక్షలకు హాజరైనట్లు ఎంఈఓ మల్లికార్జునరావు తెలిపారు తడ బాలుర ,బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ పరీక్ష కేంద్రాలలో తడ మండలంలోని చిన్నమాంబట్టు కేజీబీవీ ,రామాపురం ఉన్నత పాఠశాల, మోడరన్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మండలంలోని వాటంబేడు హై స్కూల్ విద్యార్థులు సూళ్లూరుపేటలో పరీక్షలు రాస్తున్నారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఐ నరసింహారావు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. చుట్టుపక్కల ఎవరైనా సంచరించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద మొదటిరోజు ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి.

పల్లెటూర్లకు పాకని ఎలెక్షన్ కోడ్

విశాలాంధ్ర – గుడిపాల : గుడిపాల మండలం లోని నేటి పత్రికా ప్రభావం ప్రధాన కార్యాలయాలవద్ద ఉన్న మా నమ్మకం నువ్వే జగన్ అనే ఫ్లక్సీలను అధికారులు తొలగించడం జరిగింది. కానీ మండలంలోని ప్రదాన పంచాయతీలలో, వసంతపురం, పశుమంద, తుమ్మలవారిపల్లి, పానాటూరు, మొదలగు కాలనీలలో తొలగించలేకపోయారు, వాటిని ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీ నాయకులను అధికార పార్టీ నాయకులు వారిని దుర్భాషలాడి ఇవి మా సొంతఇళ్లకున్నవి పబ్లిక్ ప్రాపర్టీ కాదు, ప్రయివేట్ ప్రాపర్టీలో ఉన్నవి తొలగించాలని జీవో ఉంటె ఇవ్వండి మీదిక్కున్నచోటు చెప్పుకోండి అని విరుచుక పడుతున్న వైకాపా కార్యకర్తలు.

16వ వార్డులో టీడీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర – గూడూరు : శంఖారావం సూపర్ 6 పథకాలపై ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం 16వ వార్డు పూలతోటలో నాయకులు వాసిలి ప్రవీణ్ కుమార్, కుమ్మురు సుమన్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు. గతంలో టీడీపీ హయాంలో వార్డులో 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించారన్నారు. గతంలో ఛైర్మెన్ గాను, ఎమ్మెల్యే గాను నా భర్త నియోజకవర్గంలో సేవలు అందించారన్నారు. గతంలో చేసిన అభివృద్ధి చూశారు..ఇపుడు అభివృద్ధి జరిగిందో లేదో ఈ ప్రాంత ప్రజలకు తెలుసన్నారు. పట్టణంలో వార్డులు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. అంతకుముందు స్థానిక నాయకులు వాసిలి అనిల్, శంకరయ్య, వెంకటరమణ, తూపిలి సురేంద్ర, బెజవాడ రమేష్, అమరేంద్ర, జనసేన నాయకులు ఇంద్రవర్ధన్ తదితరులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్రా రెడ్డి, రహీం, గుండాల లీలావతి, మట్టం శ్రావణి, శ్రీదేవి, గుండాల భారతి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తడలో టిడిపి అభ్యర్థి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర – తడ : మండల కేంద్రమైన తడలో సోమవారం సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి , జనసేన బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తడ కండ్రిగ శ్రీకాళహస్తి రోడ్డులోనున్న శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయం నుండి తన ప్రచారాన్ని టిడిపి అభ్యర్థి విజయ శ్రీ ప్రారంభిస్తూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే నినాదం తో బాబు సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ,అభ్యర్థి కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ సైకిల్ గుర్తుపై తమ యొక్క అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో తడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మురళి రెడ్డి నియోజకవర్గ టిడిపి యూత్ ప్రెసిడెంట్ రవి రెడ్డి , మత్స్యకార నాయకుడు బొమ్మన పలని , బొమ్మన శ్రీధర్ టీకే శ్రీనివాసన్, మాధవ నాయుడు, జీవ నీలకంఠం మరియు తడ ,సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమర్నాథ్ రెడ్డిని అభినందించిన నేదురుమల్లి

విశాలాంధ్ర – వెంకటగిరి: కడప జిల్లా వాసి అమర్నాథ్ రెడ్డి మన ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో ఆంధ్ర రాష్ట్ర లోని 175 నియోజవర్గాలను మోటార్ బైక్‌లో తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి గురించి వారు చేసిన అభివృద్ధి పనులు గురించి తెలియజేయాలనే ఉద్దేశంతో వెంకటగిరి నియోజకవర్గానికి విచ్చేశారు. దీని కొరకై వెంకటగిరి నియోజకవర్గానికి విచ్చేసిన అమ ర్నాథ్‌రెడ్డి శాలువా కప్పి అభినందించిన తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదరుమల్లి రామ్ కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

సోమలలో ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ఎంపిక చేసిన 3 పరిక్ష కేంద్రాల లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభ యాయి.ఈ కేంద్రాల్లో పోలీసులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్షల కు హాజరైన విద్యార్థుల కు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. చుట్టూ ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసివేయించారు.ఈ పరీక్షల ను కందూరు ,సోమల ,పెద్ద ఉప్పర పల్లి లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నారు.ఈ పరీక్ష కేంద్రాల లో 353 మంది విద్యార్థిని ,విద్యార్థులు హాజర వుతారాని ఎం.ఈ.ఓ.లు శ్రీరాములు ,శివ రత్నమ్మ లు తెలిపారు.

అన్నయ్యను ఆదరించండి : చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

విశాలాంధ్ర- రామచంద్రాపురం : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మోహిత్ అన్నయ్యను ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరిస్తే మళ్ళీ అభివృద్ధి మీ ముంగిట నిలిస్తుందని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో జరిగే పల్లె బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చంద్రప్ప నాయుడు కండ్రిగ బి.సి.కాలనీ,చంద్రప్పనాయుడు కండ్రిగ ,పిల్లారి కోన ఎస్.టి.కాలనీ, పిల్లారికోన,పుల్లమ నాయుడు కండ్రిగ నెత్తకుప్పం ఆది ఆంధ్ర వాడ గ్రామాల్లో పల్లె బాట కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గడపగడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు పెద్ద నాన్న చేసిన అభివృద్ధి ని వివరిస్తూ గ్రామాల్లో మళ్ళీ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలన్న జగనన్న ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా మోహిత్ అన్నయ్యను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు వల్లేటి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు సిరిపిరెడ్డి కేశవులు రెడ్డి, మండల కన్వీనర్ ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు సరసాని చిట్టిబాబు, ముచ్చేలి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు ఆర్ చంద్రబాబు,శేషాద్రి రెడ్డి, శశికాంత్, భాస్కర్ రాయలు, గజేంద్ర నాయుడు, మోహన్ ఆచ్చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనకై మళ్లీ వైసీపీకి ఓటు వేయండి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్రం లో ప్రజా పాలన కొనసాగించడానికి మరొకసారి వైసీపీకి ఓటు వేయాలని చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం పాకాల మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీలో హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి ,కట్టకిందపల్లి, కేశవ హరిజనవాడ ,కొత్తపల్లి గాండ్లపల్లి ,కొత్తపల్లి ,కొత్తపల్లి వడ్డిపల్లి , కుక్కల పల్లి ,కుక్కల పల్లి హజనవాడలలో ఇంటింటికి వెళ్లి వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలకు అందిన సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు."జగనన్న ప్రభుత్వంలో కులం, మతం, వర్గం, ప్రాంతం, పార్టీ అన్న తేడాలు లేకుండా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేరాయన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయునిగా, జగనన్న స్ఫూర్తితో జనం ముందుకు వచ్చిన తన అన్న మోహిత్ ను నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రంగాలను అభివృద్ధి బాటలో నడిపిస్తాడ ని హర్షిత్ రెడ్డి ప్రజలకు విన్నవించారు.ప్రతి ఇంటికీ వెళ్లి మోహిత్ రెడ్డిని ఆదరించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ చంద్రగిరి చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా 978 కోట్ల రూపాయలతో రకరకాల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం ,సర్పంచ్ సునీత , ఎంపీటీసీ గౌతమి వినాయక చెన్నుగారిపల్లి సర్పంచ్ లీలావతమ్మ, వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన రావూరి ఈశ్వరరావు టిడిపికి రాజీనామా

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రావూరి ఈశ్వరరావు టిడిపి రాజీనామా చేసి చిత్తూరు వైసిపి అభ్యర్థి విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రావూరి ఈశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తన సొంత నిధులను వెచ్చించి, తన వంతుగా కృషి చేశానని తెలిపారు. ఆ పార్టీలో బీసీలకు సముచిత స్థానం లేదని, కేవలం బీసీలను అనగదొక్కేందుకు మాత్రమే తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తనను ఆహ్వానించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశిస్తే శక్తి వంచన లేకుండా ఆ పార్టీకి సేవలు చేశానని తెలిపారు. ఈ క్రమంలో 2004 వ సంవత్సరంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మనోహర్ విజయంలో తాను కీలక పాత్ర పోషించానని పేర్కొన్నారు. అయితే కొందరు టిడిపి నేతలు బీసీ నాయకుడిగా తనను గౌరవించకపోగా తన కుటుంబాన్ని వీధిలోకి లాగారన్నారు. తన ఆస్తులను జప్తు చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ బీసీ పార్టీ అని, బీసీలకు ఆ పార్టీ ఇప్పటివరకు చేసింది ఏమీ లేదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో పాటు ఆ పార్టీని నమ్ముకుని తాను వీధిలో పడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి విజయానందరెడ్డి తన అనుచరులతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన రావూరి ఈశ్వరరావు మద్దతు కోరడంతో పాటు, తన విజయానికి పాటుపడాలన్నారు. రావూరి ఈశ్వరరావు సామాజిక కార్యకర్తలందరికీ ఆదర్శమని కొనియాడారు. తన సొంత నిధులతో పేదలకు పింఛను, బియ్యం ఇచ్చిన ఘనత రావూరి ఈశ్వరరావుకు దక్కిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రావూరి ఈశ్వరరావు సేవలను తమ పార్టీ వినియోగించుకుంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు నగర మేయర్ ఆముద, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పురుషోత్తమరెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్, కార్పొరేటర్ జ్ఞానజగదీష్, చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రెడ్డి, చిత్తూరు టౌన్ బ్యాంక్ చైర్మన్ రామ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న వైకాపా ఎన్నికల ప్రచారం : వైకాపా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరొక్కసారి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో పుంగనూరు శాసన సభ అభ్యర్థిగా గెలిపించాలని వైకాపా శ్రేణులు పిలుపు నిచ్చాయి. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుంగనూరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ వస్తుందని పలువురు వైకాపా నేతలు ధీమా వ్యక్తం చేశారు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని కోరుతూ పట్టణంతోపాటు పలు పంచాయతీలలో మోటార్ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు పుంగనూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరిగిందని అభివృద్ధిని చూసి ప్రజలందరూ అత్యధిక మెజార్టీతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు ఆమినగుంట నుంచి బజారు వీధి చౌడేపల్లి పట్టణంలో భారీగా స్కూటర్ ర్యాలీ జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి వైకాపా మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్ సుధాకర్ రెడ్డి చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యువజన కార్యదర్శి మిద్దింటి కిషోర్ రాష్ట్ర ఆర్యవైశ్య విభాగ కార్యదర్శి గ్రెందెం మంజునాథ్ సింగిల్ విండో పి హెచ్ సి చైర్మన్లు రవిచంద్ర రెడ్డి కళ్యాణ్ భరత్ వైకాపా జిల్లా సేవాదళ్ కార్యదర్శి హరీష్ రాయల్ మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర నారాయణ మాజీ ఎంపీపీలు శ్రీరామ్ రెడ్డి ప్రకాష్ రుక్మిణమ్మ సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్ రాయల్ తొండ శ్రీరాములు రూపా రేఖ,యస్సి సెల్ మండలాధ్యక్షులు వరదన గోవిందయ్య,సోషియల్ మీడియా కో-ఆర్డినేటర్, మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన వైసిపిది బియ్యపు పవిత్రరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన వైసిపిది అని, మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించేందుకు శ్రీకాళహస్తి మండలం సిద్ధంగా ఉండాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రరెడ్డి ఓటర్లను కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం, చుక్కలనిడిగల్ పంచాయతీలోని ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని పవిత్ర రెడ్డి కోరారు. ఎన్నికలు రానున్న సందర్భంగా నాలుగు సంవత్సరాలు మీకు కనిపించకుండా పోయిన వాళ్ళందరూ నేడు మీ అందరిపై అబద్ధపు ప్రేమను చూపిస్తూ మోసం చేయాలని చూస్తున్నారు వారిని అసలు నమ్మవద్దన్నారు. 4 సంవత్సరాలు మీకు అందుబాటులో ఎవరున్నారో ఆలోచన చేయాలని, కరోనా కష్టకాలంలో మీకు అందుబాటులో ఎవరున్నారో ఆలోచన చేయాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన మన వైఎస్సార్సీపీ ప్రభుత్వం పై మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలని ఓటర్లను అభ్యర్థించారు. ముందుగా పవిత్ర రెడ్డి కి శ్రీకాళహస్తి మండల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి వయ్యాల క్రిష్ణ రెడ్డి, సర్పంచ్ చుక్కల కిరణ్, మిల్క్ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రావు,చుక్కల ఎలయ్య, వెంకట్ రమణయ్య, శివరామ్ కృష్ణం రాజు, మహేష్ కుమార్, శివ, రవి, రాజ, మలికార్జున్ రాజు, లీల శంకర్, పలని రాజు, సీనం రాజు, భువన, పైపురు ప్రసాద్, గురవయ్య, మోహన్ బాబు, బాబు, ఈశ్వర రెడ్డి, బత్తి రెడ్డి, రఘుకేషవ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, చెంగల్ రయులు, రాఘవ్ రెడ్డి, రామచంద్రయ్య, నారాయణ, సురేంద్ర యాదవ్, మనోహర్, రమణ, మునిరత్నం రెడ్డి, వెంకటేష్ నాయుడు, మధుమోహన రెడ్డి, రాంమూర్తి, సురేష్, పోలిరెడ్డి, గురవయ్య, రమేష్ యాదవ్, శ్రీనివాసులు రెడ్డి, ప్రకాష్, వేణు రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు రెండు నెలల జీతాల్వివ్వండి

ఒంటి పూట నిర్వహించేందుకు అవకాశం కల్పించాలి.

చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర - పలమనేరు : సోమవారం పలమనేరు ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం సమావేశం ఆ ప్రాజెక్టు కార్యదర్శి శాంతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్‌లో పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే ఇప్పించాలని, ఎండలో తీవ్రంగా ఉన్నందున అంగన్వాడి స్కూల్ కీ ఒంటి పూట బదులు నిర్వహించే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలు గదుల్లో ఉండటానికి ఇబ్బందులు పడుతూ ఉన్నందున ప్రభుత్వము ఒంటి పూట స్కూలుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.పలమనేరు ప్రాజెక్ట్ లో ఉన్నటువంటి అధికారులు అంగన్వాడి కార్యకర్తలకు చిన్న సమస్యను కూడా భూతద్దంలో చూపిస్తూ మెమోల్లు జారీ చేస్తామని బెదిరించడాన్ని మానుకోవాలి. పలమనేర్ ప్రాజెక్ట్‌లో ఉన్నటువంటి హోయాలకు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రభుత్వ జీవో ప్రకారం ప్రమోషన్లు ఇప్పించాలి.అధికారులు , రాజకీయ వేధింపులు తగ్గించుకోవాలి, సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామల న్నింటిని పూర్తిస్థాయిలో అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి పలమనేరు పట్టణ కార్యదర్శి మంజునాథ్, పలమనేరు ప్రాజెక్టు కార్యదర్శి శాంతి నాయకులు ప్రభావతి రాధా సుబ్బమ్మ సావిత్రి వరలక్ష్మి మమత దాక్షాయిని రాజులోచన కుమారి జయమ్మ విజయమ్మ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ ఆలయానికి రూ 2.09 కోట్లు ఆదాయం

విశాలాంధ్ర-చౌడేపల్లి : శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో సోమవారం నిర్వహించిన వేలంపాట ద్వారా గంగమ్మకు రూ 2.09. 38.000 లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో చంద్రమౌళి తెలిపారు సోమవారం కొండపై చైర్మన్ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు దేవస్థానం పంచాయతీలకు చెందిన టోల్గేట్ ను సంవత్సర కాలం పాటు నిర్వహించుకొనే హక్కును భవాని నగర్ కు చెందిన రఘుపతి నాయుడు రూ 65 లక్షలకు హెచ్చుగా పాడి దక్కించుకున్నారు. పెద్ద భోగము చిన్న భోగము సేకరించుకునే హక్కును 82.03 లక్షలకు భవాని నగర్ లద్దూరామణ, తలనీలాలు సేకరించుకునే హక్కును 38.10 లక్షలకు కొలింపల్లి గంగిరెడ్డి, కొండ కింద క్యాంటీన్ ఐస్ క్రీములు కూల్ డ్రింక్స్ విక్రయించుకునే హక్కును రూ 6.01 లక్షలకు గంగాపురం డిష్ సూరి, కోళ్లు విక్రయించుకునే హక్కును రూ 6.43 లక్షలకు ప్రసాద్, పాదరక్షలు భద్రపరచుకునే హక్కును 4.76 లక్షలకు గౌతం, కొబ్బరిచిప్పలు సేకరించుకునే హక్కును 7.05 లక్షలకు డి నరసింహులు హెచ్చుగాపాడి దక్కించుకున్నారన్నారు ఫిబ్రవరి 7న వివిధ వసరులకు నిర్వహించిన వేలం పాటల్లో రూ 2.28.7000లు 8న నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ 1.01.13000 లు నేటితో మొత్తం రూ 5.39. 21000 లు దేవస్థానానికి ఆదాయం సమకూరిందన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అర్చక అధికార సిబ్బంది వేలంపాటల్లో పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు..తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో నలుగురుకి స్వల్ప గాయాలైన సంఘటన సోమవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వైపు వస్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు రైల్వే స్టేషన్ సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొంది. ఈ సంఘటనలో ముగ్గురు ప్రయాణీకులతో పాటు, బస్సు కండక్టర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ మితిమీరిన పని ఒత్తిడి కారణంగా నిద్రలేమితో బస్సును వెనకనుంచి ఢీకొట్టినట్లు సమాచారం. గత కొంతకాలంగా శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో డ్రైవర్లపై పని ఒత్తిడి ఎక్కువ అవుతుందని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు డ్రైవర్లు కూడా అను ఒత్తిడి తాళలేక అనారోగ్య సమస్యలతో మృతి చెందిన సంఘటన కూడా చోటుచేసుకున్నాయి.డ్రైవర్ నిద్రలేమి కారణంగా లారీని ఢీకొట్టినా ఎవరికి తీవ్ర గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు.

రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగించాలి : జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : వార్డు సచివాలయ పరిధిలో రాజకీయ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు బ్యానర్లు పోస్టర్లు వెంటనే తొలగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు నియోజకవర్గం ఆర్ ఓ. పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు మున్సిపల్ కమిషనర్ ఏ ఆర్ ఓ. అరుణ తో కలిసి చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ సిబ్బంది తో ఎన్నికల నిర్వహణలో సచివాలయ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని సచివాలయ సిబ్బంది మీ సచివాలయ పరిధిలోని రాజకీయ పార్టీల నాయకుల పోస్టర్లు బ్యానర్లు ఫ్లెక్సీలు కటౌట్స్ ఇప్పటికే తెలిగించడం జరిగిందని ఇంకా ఏమైనా ఉంటే పరిశీలించి తొలగించాలని, ప్రైవేట్ వ్యక్తుల కు సంబంధించి ఉంటే 24 గంటల్లో వాటిని తొలగించాలని వారికి నోటీసులు పంపించాలన్నారు. సచివాలయ పరిధిలోని ఆశ, అంగన్వాడీ వర్కర్లు, ఆర్ పి లు, రేషన్ షాప్ డీలర్లు వీరందరూ కూడా ప్రభుత్వం నుండి ఆదాయం పొందుతున్నారని, ఈ సిబ్బంది ఎవరు కూడా రాజకీయ పార్టీ నాయకుల ప్రచారాలకు, సమావేశాలకు వెళ్లకూడదని వలంటీర్లు కూడా రాజకీయ పార్టీ నాయకుల వెంట ప్రచారాలకు సమావేశాలకు వెళ్లి కూడదన్న అంశాన్ని సచివాలయ పరిధిలో సమావేశం నిర్వహించి వారికి తెలియజేయాలన్నారు. ఎవరైన వెళ్ళితే సచివాలయ సెక్రటరీలు వారిని గుర్తించి ఫోటోల సహా వివరాలను సంబంధిత ఆర్ ఓ కు పంపించాలని ఆదేశించారు. సచివాలయ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఆర్ ఓ, ఏ ఆర్ ఓ, సెక్టోరియల్ అధికారి, బిఎల్ఓ, స్థానిక ఎస్ ఐ ఫోన్ నెంబర్లను మరియు పోలింగ్ కేంద్రం నెంబరు నియోజకవర్గ నెంబరు ను పెయింట్ తో పోలింగ్ కేంద్రం గోడపై వ్రాయించాలన్నారు. ఈ పనులు అన్నిటిని రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సెక్రటరీల ను ఆదేశించారు. వివిధ టీమ్స్ కు సంబంధించిన నోడల్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లను సచివాలయ సిబ్బంది దగ్గర ఉండాలన్నారు. సచివాలయ పరిధిలో ఏమైనా ఎన్నికలకు సంబంధించి ప్రచారాలు సమావేశాలు మద్యం, డబ్బులు, పంపిణీ చేస్తుంటే అప్పుడు మీరు సంబంధిత టీమ్స్ వారికి తెలియజేయవచ్చునని తెలిపారు. సచివాలయ సిబ్బంది కూడా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని మీకు ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే ఆర్ ఓ దృష్టి కి తీసుకురావాలన్నారు. ఎన్నికల్లో తెలిసి కూడా ఏమైనా తప్పులు చేస్తే అలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ పరిధిలోని సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి పోలీసులా... మజాకా...!

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీకాళహస్తి పోలీసులు తీరు మార్చుకోవడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా తమకేమీ పట్టనట్టు వారు వ్యవహరి స్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఓ నేత నుంచి ఓ పోలీసు అధికారి లంచం వసూలు చేయడం ప్రస్తుతం మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలంలోని ఓ పంచాయతీలో దళితవాడకు సిమెంటు రోడ్డు వేయాలని స్థానికులు కోరడంతో ఆ పంచాయతీకి చెందిన ముఖ్యనేత సరే అన్నారు. దళితవాడకే చెందిన ఓ వ్యక్తికి ఈ సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు అప్పగించారు. ఈయన సిమెంటు రోడ్డు నిర్మాణం కోసం ఇసుక తీసుకు వస్తుండగా... ఎన్నికల విధుల్లో భాగంగా వెళ్లిన ఓ పోలీసు అధికారి చూశాడు. ఇసుక అక్రమంగా తరలిస్తున్నావంటూ బెదిరిం చాడు. తమ ఊరిలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఇసుక తీసుకెళ్తున్నట్లు ఆయన చెప్పినా వినలేదు. కేసు నమోదు చేయకుండా ఉండటానికి రూ. 10వేలు ఇవ్వాలని సదరు అధికారి డిమాండు చేశారు. ఈ పంచాయతీ సిమెంటు రోడ్డు పనులు అప్పగించిన అధికార పార్టీ నేత వద్దకు వెళ్లింది. ఆయన చేసేదేమీ లేక సదరు అధికారికి ఆ నేతే తన సొంత డబ్బు రూ. 10వేలు ఇచ్చి సమస్య పరిష్కరించారు. ఈ పంచాయితీ అధికార పార్టీకి చెందిన కీలక నేతకు వద్దకు వెళ్లడంతో సదరు పోలీసు అధికారిని మందలించినట్లు సమాచారం. దీంతో ఆ అధికారి మళ్లీ డబ్బు ఇచ్చిన నేతకు ఫోన్ చేసి పొరబాటు జరిగిందని... ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని చెప్పినట్లు తెలిసింది. మొత్తానికి ఈ సంఘటన మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

వైసిపి విజయానికి

ప్రతి ఒక్కరు కృషిచేయాలి

: మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో భవనము నందు వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సిపి కార్యకర్తలకు విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైఎస్ఆర్సిపి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ గౌరవ శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ,వెంకటగిరి రాజా సంస్థానాధీశుకులుసాయి కృష్ణ యాచేంద్ర, తిరుపతి ఎంపీ గురు మూర్తిగబొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి జె సి ఎస్ కన్వీనర్ శివశంకర్ రెడ్డి ధనుంజయ్య రెడ్డి , మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడు తూ.. వైసిపి మళ్లీ అధికారంలోకి రాబోతున్నాం వెంకటగిరి నియోజకవర్గంలోని ప్రజలందరికీ రామ్ కుమార్ రెడ్డి గఅండగా నిలబ డతారని చెప్పినారు. అందరం కలిసి మెలసి వైసిపి విజయానికి కృషి చేయాలి చెప్పారు. ఎన్నికల పోటీ చేస్తున్న ప్రతి వైసిపి అభ్యర్థులను గెలిపించు కోవాలని చెప్పినారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథ కాలు అందించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అడిగే ధైర్యం మనకు సీఎం మనకు ఇచ్చినారు. జన్మభూమి కమిటీలతో దోసుకున్న టిడిపి నాయకులకి ప్రతి ఇంటికి వెళ్లే అవకాశం లేదు. భారీ మెజార్టీతో విజయం సాధించడమే మన లక్ష్యం. వెంకటగిరి నియోజకవర్గానికి రామ్ కుమార్ రెడ్డి అభ్యర్థిగా ఖరారు అయినారు ఆయనే వెంకటగిరి నుండి పోటీ చేస్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలిచి వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక స్థానాలు అందించాలని కోరారు.

నాయుడుపేటలో దొంగల హల్ చల్

మూలనపడ్డ సిసి కెమెరాలు

పోలీసులకు సవాలు విసురుతున్న దొంగలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలో దొంగలు వరుస చోరీలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆదివారం మెయిన్ బజార్ లో ఉన్న రెండు షాపులలో చోరీకి పాల్పడ్డారు. ఒక బంగారు దుకాణం, మరో ప్రొవిజన్ స్టోర్ ల షట్టర్లు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. రెండు రోజుల క్రితం ఆంధ్రాబ్యాంక్ వీధిలో ఉన్న, తిరుమల ఆయిల్ దుకాణం షట్టర్ పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. ఇటీవల కాలంలో మూడు ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్లడంతోపాటు ఓ పోలీస్ అధికారి ఇంట్లో తాళాలు పగలగొట్టిమరీ దొంగతనానికి పాల్పడ్డారు. వరస చోరీలకు పోలీసుల అడ్డు కట్ట వేయలేకపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మేనకూరు ఎస్. ఈ. జెడ్. నందు పలు అంతర్జాతీయ కంపెనీలు నెలకొల్పి ఉన్నారు. ఈ కంపెనీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది కార్మికులు పనిచేస్తూ నాయుడుపేటలో నివాసం ఉంటున్నారు. వీరికి సంబంధించిన డేటా ఆ కర్మాగార యాజమాన్యం సరిచూసుకోవాల్సిన అవసరం ఉంది. పట్టణంలో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు సరిగా పనిచేయక పోవడానికి తోడు, పోలీసు గస్తీ కొరవడినందువల్లే వరస చోరీలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు రోజులకోసారి పట్టణంలో ఏదో ఒక ప్రాంతంలో దొంగతనాలు జరుగుతుండడంతో, ఏరోజు ఏప్రాంతంలో దొంగతనాలు జరుగుతాయో అని పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇకనైనా పట్టణములో నాణ్యత గల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చోరీలపై ప్రత్యేక నిఘా వేయడం తోపాటు పోలీసు గస్తీ పటిష్టంగా నిర్వహించి దొంగల బారి నుండి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

13 కోట్లు విలువగల భూ వివాదంకు పరిష్కారం

14 ఏళ్లపాటు కోర్టు చుట్టూ తిరిగిన ఇరు పార్టీలు

జడ్జ్ శ్రీనివాస్ రావుకు అభినందనలు తెలిపిన కక్షిదారులు

విశాలాంధ్ర - పలమనేరు : గత 14 ఏళ్లపాటు పెండింగ్ లో ఉన్న కేసు ఎట్టకేలకు కుప్పం క్యాంప్ కోర్టు నందు పరిష్కారం అయినట్లు పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ వి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో జడ్జ్ మాట్లాడుతూ కుప్పం క్యాంపు కోర్టు నందు జరిగిన రెండు రోజుల క్యాంపులో భాగంగా కుప్పం కు చెందిన ఇరు పార్టీలకు సంబంధించిన భూమి ఒక ఎకరా 30 సెంట్లుకు సంబంధించి గత 14 ఏళ్ల క్రితం కోర్టును ఆశ్రయించారన్నారు. అప్పటినుండి కేసు జరుగుతూ ఉందన్నారు. ప్రస్తుతం ఆ భూమి విలువ సుమారు 13 కోట్లు ఉంటుంద న్నారు .అయితే ఇ రు పార్టీల కక్ష దారులు 14 ఏళ్ల పాటు కోర్ట ను కేసు విషయంగా ఆశ్రయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో భాగంగా ఇరువర్గాల వారిని సోమవారం కోర్టు నందు కౌన్సి లింగ్ ఇచ్చి నచ్చజేపటంతో ఎట్టకేలకు రాజీ కుదరడం తో కేసును పరిష్కరించామన్నారు. దీంతో ఈ ఇరు పార్టీలకు చెందిన భూ వివాదం కేసు త్వరితగతిన పరిష్కరించిన పలమనేర్ జడ్జ్ శ్రీనివాసులకు ఆ రెండు కుటుంబాలు అభినందనలను తెలిపి సంతోషం వ్యక్తపరచడం జరిగింది.

మార్చి 20 నుండి 25వ తేదీ వరకు

పిఠాపురం శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర- తిరుపతి : కాకినాడ జిల్లా పిఠాపురం శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో మార్చి 20 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. మార్చి 19న సాయంత్రం 6 గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 20న ఉదయం 8 నుండి 8.45 గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. మార్చి 21న సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీవారి గరుడ వాహన సేవ జరుగనుంది. మార్చి 22, 23, 24వ తేదీల్లో సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు ఊంజలసేవ చేపడతారు. మార్చి 25న ఉదయం 9 నుండి 10.45 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 5 గంటలకు ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. మార్చి 26న సాయంత్రం 5.30 గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు.

శాటిలైట్ ఫోన్లపై టాస్క్‌ఫోర్స్ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి : టాస్క్ ఫోర్స్ సిబ్బంది కూంబింగ్ సమయంలో ఉపయోగించే శాటిలైట్ ఫోన్ల వినియోగం గురించి బీఎస్ ఎన్ ఎల్ అధికారులు శిక్షణ ఇచ్చే కార్యక్రమం సోమవారం జరిగింది. బీఎస్ ఎన్ ఎల్ ఏజీఎం లక్ష్మీ నారాయణ శాటిలైట్ ఫోన్ల పనితీరు గురించి వివరించారు. వాటిని ఎలా ఉపయోగించాలి, ఎలాంటి ప్రాంతాల్లో వినియోగించాలి, వాటి వలన కలిగే ప్రయోజనం గురించి విశదీకరించారు. దీనిపై కూబింగ్ చేపట్టే అధికారులతో గ్రూప్ డిస్కషన్ చేపట్టారు. కొన్ని కేస్ స్టడీలను తెలిపారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆపరేషనల్ టీమ్ లతో ఇంటరాక్ట్ అయ్యారు. శాటిలైట్ ఫోన్ల ద్వారా కమ్యూనికేషన్ ఎలా, ఎవరికి చేర వేయాలని తెలిపారు. దీనిద్వారా అత్యవసర సమయాల్లో మరో టీమ్ నుంచి సహకారం తీసుకునే వీలు ఉంటుందని చెప్పారు. ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ ఎస్ ఐలు, ఆపరేషన్ టీములు పాల్గొన్నారు.

వైభవంగా నలగుండ్రాయ స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం కడపనత్తం గ్రామంలో వెలసిన శ్రీ నల్ల గుండ్రాయి స్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగాప్రారం భమైంది. ఉదయం బ్రహ్మోత్సవాలు అంకురార్పణ, సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైంది.. ఈనెల 18 నుంచి 30 వరకు వివిధ వాహనాలలో స్వామి వారి ఊరేగింపు ఉంటుందని ధర్మకర్త మురళి స్వామి తెలిపారు. ప్రశస్తమైన పురాతన చరిత్ర కలిగిన ఆలయంలో ప్రతి ఏటా వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల ప్రజలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేకమంది ప్రజలు హాజరవుతూ ఉంటారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం పుష్ప పల్లకి వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.